క్లుప్తంగా

ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోండి

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని కుమ్మెరలో పీర్ల చావిడి స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు కలెక్టర్‌కు, అదే విధంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘర్షన్‌రెడ్డి చావిడి స్థలాన్ని ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎండీ గోరీమియా, ఖాసీం సాబ్ ఉన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఎంపీటీసీ వినతి

తెలకపల్లి: మండలంలోని గట్టురాయిపాకుల గ్రామానికి చెందిన ఎంపీటీసీ యాతం బాలయ్య గురువారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కి గౌడ్, బీసీ సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్యను కలిశారు. బీసీ అభ్యర్థిని టికెట్ కేటాయించాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం



అమ్రాబాద్: మండల కేంద్రానికి చెందిన బూసిరాజు మల్లయ్య ఈ నెల 18న పనుల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వాకబు చేసిన ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు మల్లయ్య అన్న కుమారుడు బాల్‌రాజు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



కొల్లాపూర్: మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన పలువురు గురువారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల నాగరాజు, నిరంజన్‌రావు, పాశం నాగరాజుయాదవ్, పరశురాముడు తదితరులున్నారు.

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలి

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి ప్రాంతంలో వర్షం కురువకపోవడంతో సాగు చేసిన మొక్కజొన్న, జొన్న, ఆముదం, పత్తి, తదితర వర్షాధార పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.

ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన గోలి శ్రీనివాస్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మాజీ ఎంపీ జగన్నాథంలను వారి నివాసాల వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను సన్మానించారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుమాన్‌దిన్నెలో గురువారం 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు జెడ్పీటీసీ సభ్యురాలు మేకల గౌరమ్మచంద్రయ్య యాదవ్ తెలిపారు. గ్రామంలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఈ విషయాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 25 కేవీ కేపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు. దీంతో గ్రామంలో లోఓల్టేజీ సమస్య పరిష్కారం అయ్యిందని వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రావు, చంద్రయ్య, అరవింద్, గాల్‌రెడ్డి, శంకరయ్య, నాగోషి, రాజు, భీమ్లానాయక్, సతీష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చారకొండ: మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిల్వేరు శ్రీనివాసులు వారి తల్లిదండ్రులు మలప్ప, మల్లమ్మ జ్ఞాపకార్థం గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో పద్మశాలి సత్రం ఆవరణంలో వైద్య శిబిరం నిర్వహించారు. 13 సంవత్సరాలుగా ప్రతి శివరాత్రి, రాఖీ పౌర్ణమి సందర్భంగా యాత్రికులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సత్రం అధ్యక్షుడు సత్యానారాయణ, కర్నాటి శ్రీధర్, చంద్రోశేఖర్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.





కల్వకుర్తిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమణులు



కల్వకుర్తిలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న కూతురు జ్యోతి



కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు రాఖీ కడుతున్న కౌన్సిలర్ రమ్యకుమారి

ఘనంగా రక్షాబంధన్

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నదమ్ములకు అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టి ప్రేమ ఆప్యాయలను చాటుకున్నారు. కుటుంబసమేతంగా ఉత్సాహంగా గడిపారు. జిల్లా కేంద్రలో ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయంలోని అరక్షిత బాలిక ఆశ్రమంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ కల్వకుర్తిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి సోదరిమణులు రామేశ్వరమ్మ, యశోదమ్మలు రాఖీ కట్టారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఆయన కూతురు జ్యోతి రాఖీని కట్టారు.

■ అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మహిళా కార్మికులు చైర్మన్ నర్సింహగౌడ్‌కు రాఖీ కట్టి అభిమానం చాటుకున్నారు. అలాగే హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు సోదరీమణులు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

■ కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కౌన్సిలర్ మేకల రమ్యకుమారి రాఖీ కట్టారు. బీజేపీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.

■ తెలకపల్లి మండలంలోని చిన్నముద్దునూరులో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఆయన సోదరి ఇందిర రాఖీ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు.

■ కోడేరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు.



అచ్చంపేటలో రాఖీ కడుతున్న చిన్నారి

అన్నా తమ్ముళ్ళకు అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టారు. అనంతరం స్వీట్లు తినిపించారు.

■ వెల్దండ మండల కేంద్రంతో చిన్న పెద్ద తేడా లేకుండా అన్నాదమ్ములకు అక్కాచెల్లెలు రాఖీలు కట్టారు.

■ చారకొండలో సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి అప్యాయతను చాటారు. ఇళ్లలో మహిళల సందడితో పండుగ వాతవరణం నెలకొంది. సోదరిమణులకు కానుకలు, నూతన వస్త్రాలను అందజేశారు.

■ బిజినేపల్లి, తిమ్మాజీపేట మండలాల్లో ఇంటింటా రాఖీ ఉత్సవం కనుల పండువగా కన్పించింది. అన్నదమ్ములకు రాఖీలు కట్టి సంబురపడ్డారు.

■ తాడూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో రక్షాబంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు.

■ పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోలు రాఖీ పండుగ సందడి కనిపించింది.

■ లింగాల మండల వ్యాప్తంగా సోదరులకు రాఖీలు కట్టి ప్రేమను చాటుకున్నారు.

■ ఉప్పునుంతలలో రాఖీ దుకాణాల వద్ద రాఖీ కొనేందుకు ఆడపడుచులు పోటీ పడ్డారు. రాఖీలు కట్టేందుకు పుట్టింటికి చేరుకున్నారు.

■ అమ్రాబాద్ అమరేశ్వరాలయం, పదర హనుమాన్ దేవాలయంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. మండంలోని మాదవానిపల్లిలో చత్రపతి శివాజి ప్రతిమకు రాఖీ కట్టారు.



తెలకపల్లిలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి ఇందిర



అచ్చంపేటలో ప్రభుత్వ విప్ బాలరాజుకు రాఖీ కడుతున్న సోదరి



కల్వకుర్తిలో..



అచ్చంపేటలో మున్సిపల్ చైర్మన్‌కు రాఖీ కడుతున్న మహిళా కార్మికులు



వెల్దండలో..



చారకొండ మండలం జూపల్లిలో



నాగర్‌కర్నూల్‌లో ..



తిమ్మాజీపేటలో



తాడూరులో



బిజినేపల్లిలో



వెల్దండలో



పెంట్లవెల్లిలో



లింగాలలో



అమ్రాబాద్ మాదవానిపల్లిలో



కల్వకుర్తిలో..



కోడేరులో

ఎమ్మెల్యే మర్రి ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం

తాడూరు: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని బీసీ సంఘం విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు మేడిపూర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజలను మరో సారి మోసం చేసేందుకు పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. ఏ మొఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నాడో ప్రజలకు చెప్పాలని కోరారు. ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు కరెంటు ఛార్జీలు పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు పేరుతో రైతులను దగా చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో రాములు, జంగయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఉప్పునుంతల: సూర్యపేట జిల్లాకు చెందిన వట్టె జానయ్య యాదవ్ ఎదుగుదలను ఓర్వలేక మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అధికార బలంతో అక్రమంగా 76 కేసులు నమోదు చేయించారని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆరోపించారు. గురువారం గురువారం తిప్పాపూర్ సమీపంలోని శ్రీశైలం రోడ్డుపై మంత్రి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు ఎత్తివేయడంతోపాటు మంత్రి అరాచకం ఆపకపోతే యాదవ కులస్తుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. నాయకులు శ్రీశైలం యాదవ్, అంజయ్యయాదవ్, గట్టయ్యయాదవ్, శ్రీను, పర్వతాలు యాదవ్, సతీష్ యాదవ్, గణేష్ యాదవ్, సాయినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు



మన్ననూర్: ఓటమి భయంతోనే ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంబలి బుచ్చయ్య అన్నారు. గురువారం మన్ననూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గువ్వల నీచమైన రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయో ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. ఎంపీటీసీలు శ్రీనువాసులు, ఎంఎ రహీం, వెంకటరమణ, రేణయ్య, శివాజీ, మల్లేష్, వెంకటయ్య, రాజేంద్రప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో కళాకారుల ప్రదర్శన



ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లికి చెందిన సద్గురు భక్త బృంద నాట్య మండలి కళాకారులు గురువారం ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన జానపద సంబురాల్లో యక్షగానం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గౌరవ సలహాదారు రమణాచారీ, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు వంగ శ్రీనివాసగౌడ్, భాషా సంస్కృతిక శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, సాహిత్య శాఖ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ కళాకారులను సన్మానించారు. వెంకటయ్య, రామకృష్ణ, తిర్పతయ్య, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

షెడ్ నిర్మాణానికి భూమి పూజ

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయం ఎదుట చిన్నతేరు, పెద్దతేరు నిలిపేందుకు మండల కేంద్రానికి చెందిన దాత మిర్జీ నర్సింహులు రేకుల షెడ్ నిర్మాణానికి రూ. 2లక్షలు ఆర్థిక సహాయం అందించారు. దీంతో గురువారం షెడ్ నిర్మాణానికి దాత భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, మల్లి శంకరయ్య పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కోడేరు: మండలంలోని నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి గ్రామాల్లో టీడీపీ కొల్లాపూర్ ఇన్‌చార్జ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పగిడాల శ్రీనివాసులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సాయిదీరజ్, రామస్వామి, గోపాలకృష్ణ, రామకృష్ణ, విజయభాస్కర్, చందన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



తాడూరు: హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ అన్నారు. గురువారం మండలంలోని అంతారంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ గృహలక్ష్మి, దళితబంధు, బీసీబంధు, రుణమాఫీ అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు అర్జున్, బాలయ్య, సురేష్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గాయత్రీధారణ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని భక్తమార్కండేయ శివాలయంలో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గాయత్రీధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కిషోర్, రవీందర్, సత్యనారాయణ, సుధాకర్, మల్లిఖార్జున్, కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని పద్మశాలి భవనంలో నూలు పూర్ణిమ ఉత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. 2వ రోజు గాయత్రీమాతకు, మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్త మార్కండేయ సేవా సమితి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాయత్రీధారణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పాండు, కోశాధికారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో గాయత్రీధారణలో పాల్గొన్న భక్తులు

దోమలపెంట: స్థానిక మార్కండేయ శివాలయంలో పద్మశాలి కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి యజ్ఞ నూలు పూర్ణిమను ధరించారు. ఉపసర్పంచ్ మహేష్, సంఘం నాయకులు సునీల్, శంకర్, తిరుపతయ్య, కోటయ్య, రాము, మధు, అచ్చలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని భుజాలపై ఎత్తుకొని ఊరేగిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కార్యకర్తలు భుజాలపై ఎత్తుకొని అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, పెబ్బేటి కృష్ణయ్య, జాఫర్, రుక్మద్దీన్, రాముసాగర్ ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగరాజు, ఎంపీటీసీలు రేణుక నాగరాజు, రవినాయక్, వెంకటయ్య నర్సింహా పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పలువురికి అన్నదానం చేశారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు వివిధగ్రామాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఘనంగా జరిపారు. మండల కేంద్రమైన కోడేరులో భారీ కేక్‌ను సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీపీ కొండ వెంకటరాధ, రఘువర్ధన్‌రెడ్డి తదితరులు కట్ చేశారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల బస్టాండు కూడలిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ సభ్యులు కోంద్ర బిచ్చయ్య, వెంకటేశ్వరావు, లక్ష్మణ్‌రావు, బంగారయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెండో ఏఎన్ఎంల సమ్మె

నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ రెండో ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ వారికి మద్దతు తెలిపారు. తక్షణం సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా సహాయ కార్యదర్శి చినబాక శ్రీనివాసులు, ఏఎన్ఎంల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఫర్వీన్, శ్రీవిద్య, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.